చిన్నకథ

ఏడమటిగాలి బాగా వీస్తోంది. తెరచాప ఎత్తేయ మన్నాడు సరంగు. వీ రంతా చిన్ని చిన్ని అలలుగా పోతోంది. అమ్మణమూర్తి చేతిలో నంచీతో పరుగెత్తుకొచ్చాడు. అతను రావటం ఒక్క క్షణం ఆలస్యమయ్యుంటే మెయిలు డింగీ కదిలి పోయేది. తనకు అందేదికాదు. తనురోమంటూ ఎనిమిది మైళ్ళు నడిచి పోవలసిందే! నెమ్మదిగా కదులుతున్న డింగీ అంచుమీద కాలువేసి ఎక్కాడు. ఆ మనురుకు పక్కకు పడబోయి గూడుమీదున్న వెదురు కర్ర పట్టుకున్నాడు. అంచుమీద జాగ్రత్తగా నడుస్తూ లోపలకొచ్చాడు. ఏ క్షణం పురకలు వేస్తున్న నీటిలో పడతాడోనని భయంగానే వుంది. మునలమ్మలు నయితం సునాయాసంగా అంచుమీద ఆ చివరనుంచి ఈ చివరవరకూ నడవటం చూసి అతనాశ్చర్యపడిన రోజులు చాలా వున్నాయి. లోపలోక్కసారి పడటం మూలాన కాలంతా బాగైంది. అంచుమీద జాగ్రత్తగా కూర్చుని కాళ్ళు రెండూ కదుక్కున్నాడు కాని అక్కడక్కడ పుళ్ళుమట్టి మాత్రం వదలనంటోంది. డింగీ కదిలి వెళ్ళి పోతోందని తెలియజేస్తూ బూరా వూదాడు గంటా కళాసు.

మూర్తి నెమ్మదిగా లోపలకెళ్ళాడు. పూర్తిగా వంగక పోవటం వలన తెరచాపకొయ్య తలకు తగిలింది. లోపలంతా చెమ్మగా వుంది. మొత్తం నలుగురు ప్రయాణీకులున్నారు. గెడ్డాలు మీసాలు పెరిగిపోయి కూర్చుని డింగీలో వోరగా పడుకున్నారు. వారంతా మూలా అరిపోయిన చుట్ట చేతిలో వుంచుకొని. ఓ ముసిల్ది కునికిపాట్లు పడుతోంది. చలిగాలి కొరుక్కుతింటోంది. మరోమూల ఓ అమ్మాయి కూర్చొని ఏదో పుస్తకం చదువుకుంటోంది. అతని కింకా విస్మయం కలిగింది. ప్రవచనగారికి వేషంలో వున్న అమ్మాయి డింగీలో ప్రయాణం చేస్తుండగా అతను చూడటం యిదే మొదటిసారి. తన మిత్రులు ముగ్గురు, నలుగురు పైకిళ్ళు మీదే పోతారు. 'ఆడదానిలా డింగీలో వెడుతున్నావేమిట్రా' అని తన్ను వెక్కిరిస్తారు కూడా. అతనికి బాలవ గట్టిమట్ట పైకిలు శౌక్కడ మంటే వల్లమాలిన భయం. ఏ నిమిషంలోనైనా పైకిలుతోపాటు ఆ ప్రవాహంలో కలిసిపోతాడేమోనని అతని భయం. అటువంటప్పుడు డింగీలో ప్రయాణం చేస్తున్నప్పుడు ముప్పొందుకని శుభప్రదమైన దుస్సులు కూడా వేసుకోలేదు. ఎవరు చూడొచ్చారని తలకూడా సరిగ్గా దువ్వుకోలేదు. ఎదురుగాలికి జుట్టు బాగా రేగిపోయింది. అటువంటి సందర్భంలో ఆ అమ్మాయిని చూస్తుంటే అతనికి సిగ్గేసింది. మూడవ సారి ఆ అమ్మాయివంక ధైర్యంగా చూశాడు.

ఆకాశం అపులించినట్టుగా ఎదురుగాలి అరుకు కొద్దిగా కళ్ళు చిట్లిస్తోంది. చెవుల్ని చిమ్మున్న జుట్టు, గుండ్రటి బుగ్గలు. కొంచెం లావుగా వున్నాయి. నీలి రంగు జాకెట్టు లోపల్ది లేను బాడీ స్పష్టంగా కనిపిస్తోంది. చక్కటి పువ్వుల తెల్లటి బార్డరున్న చీర. కాళ్ళకి చక్కటి స్లిప్పర్లు. సౌందర్యం తలెత్తి ఒక్కసారి అక్కడున్నట్టుంది.... మూర్తి తన కాళ్ళవంక [illegible] తప్ప మరేమీ లేదు. ఎలాగైనా తరువాత గతుకుల్లో ఎలాగ నడవటమా అని చేతి సంచీలో తడిమాడు. పాపీ... అప్పుడు తీసి తొడుక్కుంటే? [illegible]...మరీ అవసరమైతే వుంటుంది. ఆ అమ్మాయి చదువుకున్నదే అయుండాలి. తనూ చదువుకున్నవాడే. కాని వట్టి పల్లెటూరి బైతులాగున్నాడు. ఇంతకాలా ఆ అమ్మాయితో ఆరుమైళ్ళు ప్రయాణం తప్పదు. ఆదమం రెండు గంటలైనా పడుతుంది. గాలి విసురెక్కువగా వుంది కనక ఇంకా త్వరగానే వెళ్ళవచ్చు. కాని సరంగు అనుభవశాలి, ధైర్యశాలి అయితే చుక్కాని కాయగలడు. ఎవరో పరుగెత్తుకుంటూ వస్తున్నారు. డింగీకోసం కామోలు! కాని సరంగు అదేమీ గమనించకుండా పాట మొదలు పెట్టాడు. పని తగ్గినందుకు సంతోషిస్తూ గంటా కళాసులిద్దరూ సరదాగా కబుర్లంతో కిదిగారు.

'ఆపాయ' మంటూ పుర్రెవున్న బోర్డు ఎదురుగా వస్తోంది.

'తెరచాప దింపండ్రా' అన్నాడు సరంగు.

'ఇ మెంతైందండీ?' అనడిగాం దా అమ్మాయి.

'వస్తాండు...' అతను వాటి చూసుకుంటూ అన్నాడు. చేతికి వాచీ వుండటం అతనికి కొంత గౌరవాన్ని ప్రసాదించింది.

'ఆ బోర్డుకున్న సిగ్నిఫికెన్స్ ఏమిటండీ?' అనడిగింది.

అదేవనిగా పుస్తకం చదవటం మూలాన ఆమె కళ్ళలో విసుగుదల కనిపించింది.

'ఏమో!... నాకు తెలియదండీ' అంటూ వెకిలిగా నవ్వాడు. ఆమె కూడా నగం నగం నవ్వి సరంగు వడిగింది.

'ముందు వైరు తిగి నట్తోందండీ. తెరచాప కొయ్య తగులుకుంటది' అన్నాడు సరంగు. పడవ వేగానికి అసలు చిన్నాభిన్న మవుతూ గాలితోపాటు రాగాలాపన చేస్తున్నాయి.

'మీ రెక్కడి దాకా నండి?' అనడిగిందావిడ.

'దమ్మిడి రేవు దగ్గరకండీ... మీరు?' అన్నాడతను. అతను నవ్వుకున్నాడు.

'నేనూ అక్కడికేనండీ! తేగలపాడుకు వెళ్ళాలంటే అక్కడే దిగాలన్నారు. నా కిదంతా కొత్త. ఎప్పుడూ యీ దోవన రాలేదండీ! ఎందు కలా నవ్వుతున్నారు?'

మూర్తి కొంచెం సిగ్గుపడ్డాడు. తనలోతాను ఆకారణంగా నవ్వుకుంటే వెర్రివా డనుకోరు తనని? ఆమె అలాగే అనుకుందేమో! అసలే తను కించపడుతున్నాడు.

"అబ్బే!... దీనికి దమ్మిడి రేవన్న పేరెలా వచ్చిందా అని ఆలోచిస్తున్నాను. బహుశా ఎవరన్నా దమ్మిడి పారేసుకున్నారేమో!' 'మీరు హిస్టరీ స్టూడెంటా?' అంటూ చల్లగాలి వీచినట్టు నవ్వింది.

'కాదనుకోండి... అదొరకం మెదడుకు మేత. మీకా వూళ్ళో చుట్టాలున్నారా?'

'అబ్బే! వుద్యోగ రీత్యా వెడుతున్నానండీ! ఆ వూరెలాంటిదో కొంచెం చెప్పగలరా?'

'మిమ్మల్ని డిస్కోరేజ్ చెయ్యటానికి అంటున్నానుకోండి ఉన్న సంగతది. ఆ వూరంత ఆనారోగ్యకరమైన వూరు మరొక టుండదు. పైకి లేరియా చాలా ఎక్కువ. అంటే అంతా ఎలిఫెంట్ బోడకాళ్లవాళ్ల ఆనుకోండి.... ఇంక అక్కడి ప్రజలంటారా? హృదయ మిచ్చి గౌరవిస్తారు. ఆదరిస్తారు. మనసిచ్చి మాట్లాడతారు. కాని అందులో నాగరికత వుండదు. మనలా నవ్వలేరు. కొట్టాచ్చినట్టుంటుంది. ఆ సొసైటీలో పుట్‌అప్ చేయగలిగే మనస్తత్వం. మనవైర్యం వుండాలి...అయినా ఆ అడివి మధ్య మీరు చేయబోయే ఉద్యోగమేమిటి చెప్మా! నేను తెలుసుకోవచ్చా?'

ఆమె చేతిలోవున్న పుస్తకం మూసేసి 'స్కూల్ టీచర్. మీరు?' అంటూ వీడాతిగిసేసింది అప్పుడు.

'నేనూ అంతే!...మీరు వుండబోయే వూరికీ మా వూరికీమధ్య నాలుగు మైళ్ళ అగాధం. అంటే మానవులు పైతం నడవలేని గతుకుల రోడ్డు' అంటూ అతను పెదవులు మండి పోతున్నట్టు సమాధానంగా నవ్వాడు.

ఎక్కడో ఆకాశం వురిమినట్టు ంది. సౌందర్యం పత్రిగిలినట్టు ఆమె కళ్ళు పక్కకు తిప్పి చూసింది.

'వర్షం వచ్చేటట్టుగా వుంది.'

కళ్ళు బెదురుతున్నాయి.

'అమ్మో!... వర్షం వస్తే చిక్కే!... ఇంక సర్కస్ చెయ్యాల్సిరాదే! అంటే మీకు బోధపడలేదు గామోలు! మనిద్దరి దగ్గరాగొడుగు వున్నట్టుతోచదు. ఉంటే పాలగమ్మలా జారుతున్న నీలమీద గొడుగు విప్పి ఓ చేత్తో పట్టుకుని, పక్కన్న కాలవలోకిగాని, ఆటుపక్క హానుమంతుడి తోకలా పెరిగిపోతున్న తుమ్మముళ్ళ పొదమీద పడకుండా వుండడానికాను బాలెన్సు కానుకుంటూ సర్కస్‌లో తీగమీద నడుస్తున్న అమ్మాయిలా వెళ్ళాలని....' అతని హ్యూమర్‌ని ఆస్వాదించినట్టు ఆమె పొడిపొడిగా నవ్వింది.

'సారీ...వర్షంరాదని గొడుగు తెచ్చుకోలేదు.' ఆమె పేరు తెలుసుకున్నా డతను—జానకి.

కుదికిపట్టు పడుతున్న ముసిల్దాని తలకు కొంచెం బయటకు పాడుచుకు వచ్చిన వెదురు

పద్మశ్రీ స్థానం నరసింహారావుగారికి వుయ్యూరులోని పాలిటెక్నిక్ విద్యార్థులు సన్మానం చేసిన సందర్భంలో తీసిన ఫొటో. నిలుచున్నవారు ఉపాధ్యాయుల నాటక ప్రదర్శనంలో పాల్గొన్నట్టివారు

అనుబంధం★

శ్రీ

ఆర్. యం. చిదంబరం

క్రర గుచ్చుకుంది. తేలుకుట్టినట్టు లేచి కూర్చుంది. ఎదురుగా మంచి వయసులో వున్న అమ్మాయి, అబ్బాయి కనిపించారు. వాళ్ళిద్దర్నీ, లోకం పోకడను విమర్శించటానికి తగిన సమాధ్యాయి దొరక్క చుట్టూ చూసింది. 'రేలుగేటు దాటిందా బాబూ!' అంది. లేదన్నట్టు చేతులు వూపాడు రెండో వాడితో సంభాషణలో మునిగిన గంటాకళాసు. వడవ ఒక్క కుదుపు కుదిపి ఆగింది.

తిరగబడిందేమోనని అతడు కంగారు పడ్డాడు. డింగీ వడ్డుకు వోరగా రావటం వలన తెరచాప కొయ్య చెట్టుకొమ్మకు తగులుకుంది. వడవ తిరగబడవలసిందే కాని కొమ్మ మీదనుంచి కొయ్య జారిపోయింది. పెద్ద ప్రమాదం తప్పినట్టు గా చూస్తూ సరంగు 'ఒరేయ్!... మీ కబుర్లు తగలడ. ఆందర్నీ చంపేసేలా వున్నారు. కొంచెం వళ్ళు దగ్గరుంచుకొని జాగ్రత్తగా వుండండిరా' అని కూతలేశాడు. రెండు రోజుల కితం రెండు రూపాయల బయానా కూడా పుచ్చుకుని మోసగించిపోయిన మాలదాన్ని గురించి వాపోతున్నారు. గాలివినురుకు డింగీ వాయువేగంతో పోతోంది.

'ఒరేయ్!...తెరచాప దింపండిరా. గాలి జోరు ఎక్కువగా వుంది.' అనరిచాడు సరంగు. ఇద్దరూ కలిసి తెరచాప కొంతవరకూ దింపి డమాను నర్దారు.

''ఒరేయ్! ఆడికి భయంరా! నుక్కాని కాయలేక —ఎదవ—మనమీ దెగురుతాడు! నిజానికి నన్నక్కడ కూకోబెడితే అయిదు నిమిషాల్లో పూలరేవు కాడికి సేరుద్దును. తెలుసా?' అంటూ ఇద్దరూ చెవులు కొరుక్కున్నారు. ఆ మాటలు విన్న మూర్తి—జానకి నవ్వటంతో ఇద్దరూ మామూలు కబుర్లలో పడ్డారు.

జానకిని గురించి అతనింకా చాలా అడగాలనుకున్నాడు. కిందటి రాత్రంతా నిద్రలేక పోవటం మూలాన కళ్ళు బరువుగా మూతపడుతున్నాయి. చల్లగాలి వీస్తోంది.

'కైల్లో బోలెడుమంది ప్రయాణీకులు కలియటంలేదూ?' అనుకున్నాడు.

'ఏమండోయ్!...దమ్మిడిరేవు వచ్చింది' అంది జానకి అతన్ని లేపుతూ. కంగారు పడుతూ లేచాడు. గంటాకళాసు లిద్దరూ ఎంతగట్టిగా లాగి పెట్టినా పడవ పురకలు వేయటానికి యత్నిస్తోంది. అశాంతితో కొట్టుకుంటున్న గుండెలా తెరచాపఆటూయిటూ కొట్టుకుంటోంది. ఇద్దరూ దిగారు. తెరచాప కొయ్య మరో మొట్టికాయ మొట్టి అతనికి నీడొక్కిచ్చింది. పడవ కదిలిపోయింది. పడవలో వున్నంత సేపూ అది పెద్దదిగా కనిపించింది. ఇప్పుడు సముద్రంలో కాగితం పడవలా వుంది.

ఆ ప్రదేశంలో వాళ్ళిద్దరూ తప్పించి మరెవరూ లేరు. దమ్మిడిరేవు దగ్గర్నించి రెండు దోవలు చీలిపోతున్నాయి. ఒకటి కొంచెం వెడల్పుగా వుంది. రెండవది సన్నని కాలి బాట. ఆకాశాన్ని చూడగానే అతనికి భయంవేసింది. నల్లటిరంగు పూసుకుని కళ్ళల్లోంచి మెరపులు కక్కుతూ పురుముతోంది. నిజానికి వర్షమే వస్తే ముందు గతేమిటి? చెట్లన్నీ నెమ్మదిగా కదులుతున్నాయి. దూరంగా పశువులమందను తోలుకుంటూ పాలేళ్ళకుర్రాళ్ళు సన్నగా పాడుతున్నారు.

'ఇందులో తేగలపాడుకు ఏదండి దోవ?' అనడిగింది.

'నడవండి...అదే తోవ. నేనూ వస్తున్నాగుగా! ఇంకా సుమారు మూడు మైళ్ళు నడవాలి. ఆ తరవాత మీ దోవ మీది.... నా దోవ నాది. త్వరగా నడవండి. వర్షం వచ్చేటట్టుగా వుంది.'

జానకి చకచకా నడుస్తోంది. కొంతదూరం ఇద్దరూ మౌనంగా నడిచారు. అంతా గతుకుల దారి. వర్షానికి తడిసి, ఎండకు ఎండిగడ్డ కట్టుకుపోయి న నల్లమట్టి నేల. తమకూడా జోళ్ళు తొడుక్కుందామా అనుకున్నాడు. కాని గమ్యస్థానం చేరుకునే లోగా దాని జీవితం అంతరిస్తుంది. జానకిమాత్రం స్లిప్పర్లతోనే నడుస్తోంది. ఆ మెత్తటి పాదాలు ముళ్ళు మీద నడుస్తుంటే నిజానికి తను సహించలేక పోయాడు. ఇంత అందం—నాగరికత వుండి ఈ దిక్కూ మొక్కూలేని పల్లెటూళ్ళో వుద్యోగ మెందుకు? పోనీ అర్థికపు చిక్కులనుకుంటే!... మెళ్ళో నెక్లెసు కనిపిస్తోంది. పేలికువ్వు వుంగరంలో ఎర్ర రాయి కారు మబ్బులు కబళించగా నిగిలిన సూర్య కిరణాల వెలుగులో తళుక్కుమంది. నుదుటిమీద తామరాకు నీది నీటి బొట్లలా స్వేద బిందువులు. అలిసిపోయింది గామోలు! ముందున్నది ముప్పళ్ళు నిండగున్నట్టు, తరగనంతదూరం వుంది.

'మీరు జోళ్ళు లేకుండా ఈ ముళ్ళమీద ఎలా నడవ గలుగుతున్నారు?' అనడిగింది ఒక్క క్షణం ఆగి.

'మీరుకూడా స్లిప్పర్లు తీసేసి నడిస్తే బోధపడుతుంది.. ఏమైనా యింతటి శ్రమను ఎందుకు కోరితెచ్చుకున్నారు? ఆ వూళ్ళో మీ కెవరైనా చుట్టాలున్నారా? పోనీ స్నేహితులు? నరదా లేని పరాయి వూళ్ళకి కూడా వైద్యులూ, మీరూ వూళ్ళకి దోవన్నా తెలియకుండా ఎలుబడిపడేలా నానాలం అం గాను.'

తూండటం నాకో పాలీ అనుకోండి. జీవితంలో గ్రహించం దగ్గది నాలుగు వూళ్ళు తిరిగితేనే గాని తెలియదు. అనవసరమనుకుంటే అంతా అనవసరమే!'

రెండు నిమిషాల నిశ్శబ్దానంతరం 'అబ్బ!' అంది.

'ఏం?' అన్నా డతను కంగారుపడుతూ.

'రాయి తగిలింది కాలికి' అంటూ బొటన వేలు చూసుకుంది. దెబ్బ గట్టిగానే తగిలింది. రక్తం కొంగి చూస్తోంది.

'అక్కడికైతే యీపాటికి టింటర్ అయోడిన్ రాసి నాన హంగామా చేద్దురు. ఇక్కడ చావు బతుకుల మధ్య వున్నా ఎవరూ చూడరు.'

నర్రుమని ఏదో పొడుతున్న చప్పుడైంది పక్కనున్న పొదలో. మూర్తి పరకాయించి చూశాడు బురద పామేమోనని. కాదు- త్రాచు. అయినా ఎందుకు భయపడటం? దానికి పని చెయ్యనప్పుడు ఆదిమాత్రం వుత్త పుణ్యానికి ఎందుకు తిరగబడుతుంది? అతను వేలెత్తి చూపించాడు. భయంతో కళ్ళు పెద్దవి చేసి 'అమ్మో!... పామే! ఇక్కడని కూడా వుంటాయా' అనడిగింది. మూర్తి లేతాకును తుంచి పారేసినట్టు నాటికేం లోటు? లక్షలున్నాయి' అన్నాడు. మరో నాలుగడుగులు వేసేసరికి మరో పాము పొదాలో అలికిడి విని కదిలిపోయింది.

'ఆదుగో... మరో త్రాచు' అంటూ రెండవ వైపుకు తప్పుకుంది. ఈ మాట కతను కెర టంలా వచ్చే నవ్వును అపుకోలేక పొంకెన్ చిమ్ముతున్నట్టు నవ్వుతూ, ''కాదు...బురద పాము... అదేమీ చేయదు'' అన్నాడు.

'అబ్బ!... ఇంక నడవలేనండి. కాళ్ళు పీకుతున్నాయి. కాసేపిక్కడ కూర్చుందాం.'

'ఒక్కమాటు పైకి చూడండి. మీకిప్రాంతపు అనుభవం లేదు. అందుకే అగ మంటున్నారు. వర్షం ముందుకొస్తోంది.' ఆమె సమాధానం చెప్పకుండా అక్కడే చతికిలపడింది. ఏమనుకుందో యేమోకాని స్లిప్పర్లు రెండూ సంచీలో వుంచింది. కర్చీఫ్ రెండుగా చింపి బొటను వేలుకు కట్టు కట్టుకుం ది. తెల్ల కాగితంమీద ఎర్ర సీరా గీతల్లా రక్తపు జీరలు. అతను పోదామనుకుంటూ ఆమెకు కొంచెం దూరంలో చతికిల పడ్డాడు. నాన చినుకు మీద పడ్డట్టయింది. మూర్తికి జెడరెక్కువైంది.

'వర్షం వస్తోంది. లేవండి పోదాం.'

బలవంతంగా ఆమె లేవగానే ఇద్దరూ బయలు దేరారు. ఇంకా మైలున్నర పై చిలుకు వుంది. ఆ తరువాత ఇద్దరి మార్గాలూ వీలిపోతాయి. ఏడుడుగులు వేసేసరికి చిన్న తుంపరలు పడసాగాయి. నిశ్శబ్దంగా వున్న వెల్కిస్లీ—న్యాన మ్మద భంగమైనట్టు మసిస్వరూపిణి సుల్లే తలలు ఆటూ యిటూ వూగిస్తూ కదలసాగాయి. నమ్మం దొరకగానే పిలుచుకుపడే శత్రువులను పుల్లే నిర్జీవంగా పడుకున్న ఆకులన్నీ లేచి పడుతున్నాయి.

'నడక వేగం హెచ్చిద్దాం' అందామె. చిన్న పిల్లాడిని 'జూటీ' బెదిరించినట్టు కారుమబ్బులు తగిలింపు కున్న ఆకాశం కేసి చూసింది.

'ఏమ్మమోజురం.' మూర్తి గుటుక్కుమన్నాడు. ఎక్కడా ఆశ్రయం లేదు. ఎక్కడికో పని నిమిత్తం బయటికి వచ్చినట్టుగా ఎవరో కిట్టిందు పాడ కనిపించింది. ఇద్దరూ అక్కడికి కేసుగానే లోగా కొంత తడిసి పోయారు. లోపల ఆత నమకున్నంత అసహ్యం గాలేదు. ఇలాంటి పాకలు కట్టించిన అవరిచిత వ్యక్తులందరికీ అతను నమస్కరించాడు. ఓ మూల ఈతాకుల చాప వుంటే అది మధ్య పరిచాడు. నాస్తికత్వం విజృంభించిన అతని హృదయంలో ఒక్క పారిగా భగవంతుడి మీద అతని దయ మీద అమితమైన విశ్వాసం కలిగింది.

'బయలుదేరిన వేళా విశేషం. అటు వర్షం కురుస్తోంది. ఇటు పాక కూడా కురవదు కదా? మీ సరి భాషలో ఇంక మనకు తీగెమీద సర్కస్ తప్పదంటారు?' అంటూ చాప మీద కూర్చుంది. మూర్తి బయటకు చూశాడు. వర్షం ఉధృతమవుతూంది. కనీసం రెండు గంటలైనా ఆగవలసి వచ్చేలాగుంది. నీలి రంగు జాకెట్టు వెనక భాగం తడవం వలన బుజాల వొంపులు బాగా కనిపిస్తున్నాయి. చీర కూడా కొద్దిగా తడిసింది.

'ఇది జనసంచారం లేని అడివనుకుంటాను... వయం.....సింహాలూ, పెద్ద పులు లా కూడా వున్నాయేమో! మీదపడి మింగతాయి.' చెదరిపోయిన ముంగురుల్ని సవరించుకుంటూ అంది. అద్దం—దువ్వెనా లేనందుకు ఆమె ఫీలవుతోంది అనుకున్నాడు.

'బట్ట మార్చుకుంటారా?... పాపీ నేను కొంత సేపు బయట నిలబడతాను.' జానకి నవ్వి వూరుకుంది. వర్షంలో తడుసూ. వచ్చిన పక్కొంకటి లోపలికి తొంగి చూసింది. లోపల మనుష్యు లున్నారని గ్రహించుకోగానే సరుగు లంకించుకుంది. బురద పామొకటి లోపల్నుంచి పాకుతూ వెళ్ళింది. జానకి అతనికింకా దగ్గరగా జరిగింది. తుమ్మిదకు భయపడిదిక్కుతోచక ఆటూ యిటూ చెదరుగా చూస్తున్న శకుంతల ఎదురుగా కనిపించిందతనికి. ఇద్దరికీ మధ్య ఒక్కడుగు కూడా ఎడం లేదు. బాంబులు బద్దలైనట్టు ఆకాశం గర్జిస్తోంది. ఏ తాటి చెట్టు మీదనో పిడుగు పడి వుంటుంది. ప్రకృతి విజృంభించి ఎదిరిస్తోంది. అనంత సముద్రంలో నీటి బొట్లలా ఇద్దరు వ్యక్తులు. ప్రకృతి శిరస్సు వంచి చల్లగా చూసి వుంటే?..... తనకే విచిత్రానుభవం కలుగక పోను. 'మీ రన్న మాట నిజమే ననిపిస్తోందండి. హాయిగా ఇంటి దగ్గరుండక ఎందుకీ బాధ? కోరి కొరివితో...అన్న సామెతలా?'

మూర్తి ఏమీ మాట్లాడలేదు. ఆమె మాటల తీరూ తత్వం చూస్తుంటే చిత్ర విచిత్రంగా కనిపించింది. శ్రీమంతురాలే అయుంటుంది. 'పెద్ద నేడా—నౌకర్లు—కేడిలాలు—లేవకుండానే బెడ్‌కాఫీ—గంట కో డ్రెస్ చేయింజ్—కార్లూ—షికార్లూ అదేగామోసు ఆమె జీవితం. మానసిక పతనం వుండి వుండాలి. కళ్ళల్లో ఏ మూలనో చీకటి కన్నె తేలుకు వూగిస్తోంది. మాటల్లో కూడా చీకటి అక్కడక్కడ వుంది. ఇద రూ నిశ్చలంగా కూర్చున్నారు. ఆకాశం పేగులు తెగి నట్టు వర్షం కురుస్తోంది.

'మీరు నా కో సాయం చేయగలరా?

ఆతని వైపుకు తిరిగి కళ్ళల్లో సూటిగా చూస్తూ ప్రశ్నించింది. ఆమెకు దగ్గరగా కూర్చోటానికి అతనికి భయంగా వుంది. ఆమె చొరవకు తనుబెదిరిపోయాడు. ఏమిటన్నట్టు చూశాడు. 'మరేం లేదు. మీ వూరు వెళ్ళాక రేపు తనాదివాతాల్లో వచ్చి నా యోగక్షేమాలు కనుక్కుంటారేమోనని. ఒంటరిగా వుండటానికి భయంగా వుంటుంది. మీ పరిచయం కలిగాక నా కెంతో యిదిగా వుంది. మన స్నేహం వృద్ధి కావాలనే నా వూహా...'

అతను తుషార బిందువులు నర్తిస్తున్నట్టు నవ్వి 'అలాగే—అవశ్యం' అన్నాడు. అతని స్నేహాన్ని ఇంతవరకూ వున్నంతగా భావించి ఆహ్వానించినవారెవరూ లేరు.

''అమ్మోయ్!'' అంటూ వులిక్కిపడి అతని మీద కొక్కసారి—పుష్పించి సౌరభం నిరజిమ్ముతూన్న గులాబీ మొక్కలా—ఒరిగింది. ముళ్ళను తప్పించడమెలా? అస అది సాధ్యమవుతుందా? అతను కారణం తెలియక కంగారుపడి లేచి నిలబడ్డాడు. ఆమె కూడా నిలబడింది. పైవ ఎలుక పిల్లను పట్టుకోటానికి వెదురు కర్ర మీదుగా పాకిన పాము పట్టు తప్పి ఆమె వళ్ళో పడింది. దాంతో పాడలిపోయింది. అతని వళ్ళో ఆమె పడటానికి కారణ మేమైనా పర్యవసానాల్లో కాని దొరకదు. దొరికినా ఆరగడియట మెలానా? ...ప్రాణం పోయినట్టు కనిపించినా తల వెంట్రుక చివర ఇరవైనాలుగు గంటల వరకు వుంటుందట. పరైన మంత్రం వేసి ప్రయత్నిస్తే విషం దిగి తిరిగి బ్రతకవచ్చు. అంచేత గంటలో ప్రాణం పోయినా ఆమెను బతికించుకోవటానికి ఇరవైనాలుగు గంటల వరకూ అవకాశ ముంది. ఛీ... ఏమిటీ ఆలోచనలు! నీట మునిగినవానికి గడ్డిపర కందితే బతకవచ్చు అనుకుంటాడు. ''ఏమిటి చెయ్యటం? అయ్యో! ఏం తోచటంలేదు. నడవ లేరుగా... ఎలా ...ఎలా?''

అతనికి కాళ్ల కింద భూమి వణకింది. కాళ్ళూ చేతులూ వణుకుతున్నాయి. జుట్టు పీక్కున్నాడు. ఆమెకోసం తనెందుకు బాధపడాలి? ఆమెను రక్షించుకోవలసిన అవసరం తనకేమొచ్చింది. ఇద్దరికీ ఏమిటీ అనుబంధం! ...చెచ్చటి కొగిలి. ఛీ... ఛీ...

''మరేం బాధపడకండి. అది తానుపామూగా. తెలియకుండా తొక్కేశాను. అయినా అడుగుల చప్పుడు వినగానే అవి తప్పుకుంటా యనుకున్నాను. అంతా జరిగిపోయింది. ఈ క్షణం నేను చచ్చిపోతా. నన్ని నిస్సహాయ పరిస్థితిలో ఎవరూ రక్షించలేరు. ఆఖరికి తత్వరుడి తరం కూడా కాదు. నాకోసం ప్రయత్నపడకండి. మీరు చేయగలిగింది ఏమీ లేదు. నామాట విని సుఖంగా వెళ్లిపొండి.''

అతనికి గట్టిగా ఏడవా లనిపించింది. కాని ధ్వని మాత్రం పైకి పెగలి రాలేదు. వెర్రిగా చుట్టూ చూశాడు. ఏముంది? వైరాగ్యాన్ని పుక్షత పరిచే ప్రకృతి. కనుచూపు మేర దూరం వరకూ ఎక్కడా యిళ్లు లేవు. వుండవు. ఈ దోవన తనకు మనరిచితమైంది! ''తేకపోతే మళ్లీ వర్షం వస్తుంది. తడిసిపోతారు. జాగ్రత్తగా త్వరగా వెళ్లండి. నన్ను రక్షించలేకపోయానని బాధపడకండి. వృధాగా విచారపడి లాభంలేదు. జీవితంమీద నా కెన్నడూ ఆశ లేదు. మీరు మాత్రం దారి నూసుకుని నడవండి. ఉత్తరువుల్యానికి పాము లేమీ చేయవు. దాన్నేదో చేసుంటాను. అందుకే పగబట్టింది. ఇక ముందు మాత్రం ఈ తోవన మీరు రాకండి. ఎవర్నీ తీసుకురాకండి. ఆరమైలు చుట్టు తిరిగైనా ఆ దోవమ్మీద వెళ్లండి. అయినా ఖర్మకాని...'' అతని చెయ్యి పట్టుకుని నడుస్తోంది.

''ఒక విషయం చెప్తాను... నన్ను క్షమిస్తారా?''

శిథిల కట్టడాల్లోంచి వచ్చిన మాటల్లా వున్నాయి.

''చెప్పండి.''

''ఇంతసేపూ నా గురించి నేను చెప్పుకున్న దంతా అబద్ధం— కల్పన, ఆత్మ గౌరవంకోసం అప్పు పూలలు— ఈ ఉద్యోగం నా భుక్తికోసం. నేను నిరాశ్రితను. ఇంక నన్ను మీ తోడుకున్నా కానీ! అంతకు ముందు కూడా అబద్ధం చెప్పటమే ఒక్క కడపకి రోజు. నేను బ్రాహ్మణి వెళ్లండి. ఏ పనులూ. కానుకలూ చెప్పండి. మీరు మనకా భగవంతుడు నమని.''

అతను భూగోళం అంతా తగలబడుతూన్నట్టు చూస్తూ ''అలాగే'' అన్నాడు. జానకి మాటల్లో వుండే నిజానిజాల్ని గురించి ఆలోచించే అవకాశం మూర్తికి లేకపోయింది. నోటమ్మట నురగలు వస్తున్నాయి. ఆమెను పక్క వూరికి చేర్చట మెలాగో? తను అప్పిరిధాలా బుతహీనుడు. పర్వానికి వెళ్ళు కింద విశ్రాంతి తీసుకున్న పక్క బేదురుతూ కదిలిపోయింది. మరో పాము పాకుతూ వెళ్ళింది. అతని కొకసారి సృష్టిమీద — అర్థంలేని వైరాగ్యం — అహంకారం — నిముగు కలిగాయి. అతను చేయగలిగిం దేమిటి? ప్రతివాడికీ సృష్టిమీద, మానవులమీద హద్దు పద్దు లేండా కోపం వస్తుంది. కాని మహా సముద్రంలోనీటిబొట్టు...?

మరో పదడుగులు ముందుకు వేసేసరికి బుజాన కర్ర వేసుకుని ఎవరో వస్తున్నారు. అతనికి ప్రాణం లేచివచ్చింది. సంగతంతా చెప్పాడు. అతనంతా విన్నాక సానుభూతిగా చూశాడు.

''అరెరె... ఎంతపని జరిగింది! మొన్న యీ పామేగామోనండి— గేదెను కాటేసింది. అది సచ్చిపోయింది. దాన్ని సంపేద్దా మనుకుంటూ వుంటే అందటంలేదు. అమ్మాయిగా రెన్నాలగో రామాయుపాలెం సేరిస్తే అక్కడ మంత్రం ఏత్తారు. పదండి... బుజాన్నేసుకుని పోక పెళ్లో రిలా సెయ్యి వుచ్చుకుని నడిపిస్తున్నారా? భలే మొగాడివయ్యా! ...గెడ్డం తగలడుతుంటే సుట్టు కాల్చుకుంటూ నన్నాడట సీబోటి మారాజే!'' అని జానకిని బుజాన్నేసుకుని చకచక నడక సాగించాడు. మూర్తి అడ్డు చెప్పలేదు. అడ్డు చెబితే అది మూర్ఖత్వమే అవుతుంది. ఏ చిన్న ప్రయత్నమైనా ఆమెను రక్షిస్తే చాలు. అతనికి నడక అలవాటు కనక చకచక నడుస్తున్నాడు. మధ్య మధ్య నడబోతున్నప్పుడు కర్రను నేలమీదుకుంటున్నాడు. అతన్నీ పాటు మూర్తి కూడా పరుగెడుతున్నాడు. ఒక చోటుకొలుజారి పడ్డాడు. బట్టలు బురా బయ్యాయి. దేన్నీ గమనించకుండా నడుస్తున్నాడు.

''ఎవరండీ! ఈ యమ్మాయి?''

తన భార్యేనని అనుకోవటానికి అవకాశాలు తక్కువేమో!

అతను చెప్పాడు.

''అరె... మాది తేగలపాడే! అక్కడీ విడ కెవరూ లేరుగామోసు! ఎంత కట్టు మొచ్చిందీ అందుకే యీ ఉజ్జాగాలు సేసేవాళ్లను మూస్తే నాకు నంట.''

అరగంట గడిచాక ముగ్గురూ రామన్నపాలెం చేరుకున్నారు. ఆవూరి పేరు మూర్తి విన్నాడు కాని అడ్డదోవ అతనికి తెలియదు. మంత్రం వేసేవాడొచ్చాడు.

''కాటేసి ఎంతసేపైంది?'' అనడిగాడు.

''అరగంట పైచిలుకు.'' అన్నాడు మూర్తి. అతను వెదవి విరుస్తూ మంత్రం చేశాడు. ఇదివరకు యిద్దరు ముగ్గురకు మంత్రంచేస్తే ఎవరూ బతకలేదట! అంచేత అతని మంత్రంలో పటుత్వం తక్కువ పని అక్కడ చేరిన నలుగురూ అనుకుంటున్నారు. దాంతో మూర్తిలో మిగిలిన కొన పిరిలాంటి ఆశ కూడా నశించింది. హృదయ వేగం ఎక్కువైంది. గోడకుతలవేసి వాడుకోవాలనిపించింది.

''అరెరె... నా దగ్గర నాగదుంపలేదు. వుంటే బాగుండును'' అని వాపోయాడు మంత్రగాడు.

ఎవరిదగ్గరైనా వుంటుందేమో తెస్తా రేమోనని ఆశగా అందరికేసి ఓమాటు చూశాడు. ఎవరూ కదల లేదు, పలకలేదు.

మరో పావుగంటకు అంటే కాటేసిన గంటకు సౌందర్యం అంతరించింది. నాలుగు గంటలకు పైగా అతని హృదయాన్ని కంచేసిన సౌందర్యపు వెలుగు ఆతనిలో అణగి సంఘానికి భయపడి మూల నిద్రపోతున్న బాధల్ని రేకెత్తిస్తోంది. అత

ఆరోగ్యమే సౌఖ్యమునకు కీలకము

నవరత్నములలో ఇమిడియున్న వ్యాధి చికిత్సాగుణములు, చూర్ణముల అమోఘ శక్తి మున్నగు విధానములను కనిపెట్టుటయే ఆయుర్వేద శాస్త్రమునందలి గొప్ప విశేషము.

కవిరాజ్ పండిత్ దురాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన

నవరత్న కల్ప

చంద్రములు, కెంపులు మొదలైన నవరత్నముల మార్గము సమర్పించుచున్నారు.

ఇది విషసంబంధమైనది కాదు. ఏమాత్రం అపాయము చేయదు. అన్ని రుతువులలోను అందరూ సేవించవచ్చును.

సరముల బలహీనత, జీర్ణసంబంధమైన జబ్బులు, బోదకాలు, కుష్ఠు, ఫిస్టుల, మూలవ్యాధి, ఉబ్బసం, ఇంకను అనేక చిన్న పెద్ద జబ్బులన్నిటికి ఇది రామబాణము.

మిగిలిన వివరములకు వ్రాయండి:

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City. (India).
Grams: Navratna.

గుణాన్నత్యతకు 35 వత్సరములకు పైగా పేరుపొందినది

కృష్ణవేణి సీరా

అన్నిరకములు పాన్‌టెన్స్ కలములకున్నూ ఉపయోగించ వచ్చును

చౌక అమ్మకము!

నచ్చకపోతే డబ్బు వాపసు



రిస్టువాచి స్మాల్ సైజు
గ్యా. 3. సం.లు
36/- 17 జూయల్స్ 42/-
21 జూయల్స్ హైక్లాస్ మెకానిజం 55/-
వాటర్‌ప్రూఫ్ షేప్-రకం పైమాదిరి:
5 జూ. క్రోం 24/- రో. గోల్డు 26/-
15 జూ. క్రోం 30/- రో. గోల్డు 32/-
పోస్టేజి అండ్ ప్యాకింగు రు. 2/-అదనం.
బహుమతి-ఒక వాచి కొనేవారికి పైలట్ పెన్ గాని, పాకెట్ వాచిగాని ఉచితం - ఏ రెండు వారీలైన కొంటే ఒక పైంపీను (జర్మని) గాని, ఒక రిస్టువాచిగాని ఉచితం.

PRIMA WATCH CO. (T 5)
Post Box No. 983, CALCUTTA-1.



మోడల్ నెం. 26 రు. 13-8-0
జనరల్ కేన్ ఫర్నిచర్ మార్ట్,
16/3-ఏ, రాయపేట హై రోడ్,
(పోలీస్‌స్టేషన్ సమీపం) మద్రాసు-14.

★ బోలి ★

మేహపొడ వగైరా చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు సలహాకు నేడే వ్రాయండి.
జి. వి. రెడ్డి & కో., (రజిస్టర్డు)
భాస్కరాశ్రమము, గోపాలపురం,
తూర్పు గోదావరి జిల్లా, S. R.

అంతా: 'AZEEZBEEDI' ఫోను: 222
ఎల్లప్పుడు 1900 సం॥ నుంచి ప్రసిద్ధి చెందిన మా 4 గుణముల బ్రాండు బీడీలు - సిగారులనే వాడండి.



1940 ట్రేడ్ మార్కు చట్టం ప్రకారం ట్రేడ్ మార్కు రిజిస్టరయినది.
నెం 159024
తయారుచేయువారు:
కె. అజీజుల్ అజీజ్ సాహెబ్ & సన్స్
వెల్లూరు (N. A.)

వ్యాసంపుత్రం

గజదొంగలు

"డిటెక్టివ్" పత్రికా సంపాదకులు శ్రీ పెంపోరావు రచించిన కథల సంపుటి.

ఇందులో నిర్దోషికి సంకెళ్లు వేస్తే నిలుస్తాయా? శిక్షించిన దేవరు, రక్షించిన దేవరు? ఆఖరి చిత్రంలోని అంతరార్థం, శనివారం హంతకుడు, గజదొంగలు అనే కథలున్నాయి.

ఈ కథలన్ని మంచి బిగువుగల సన్నివేశాలతో, చక్కని శిల్పంతో నిండి వున్నాయి.

డిటెక్టివ్ నవలలు, కథలు చదవగోరే వారికి మంచి కాలక్షేపం కలిగించగలవు. ఫూల్ స్కేప్ సైజు- అందమైన త్రివర్ణ చిత్రంతో-చక్కని గెటప్. 200 పేజీలు. వెల రూపాయ పావలా. ప్రాప్తిస్థానం: కుబేరా ఎంటర్‌ప్రైసెస్ లిమిటెడ్, 21, సుంకురామచెట్టి వీధి, మద్రాసు- 1.

ఆకాశవాణి

బ్రహ్మశ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారు వ్రాసినది. ప్రసిద్ధ రాజకీయనాయకులైన రచయిత 'దైవికముగా' తమకు వేర్వేరు సమయాలలో తోచిన భావాలతో రచించిన గీతాలు, గేయాలు, పద్యాలు కల సంపుటిఇది.

ఈ గేయాలు రస ప్రధానమైనవి. భావబంధురమైనవి, ఎంతో హృదయం గమంగా వున్నవి. క్రౌన్ సైజు 84 పేజీలు వెల 1-4-0 వలయువారు: గోష్ఠి ప్రచురణాలయము, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా అని వ్రాయవచ్చు.

వలలో చిక్కిన వనిత

శ్రీ కొమ్మూరి సాంబశివరావు రచించిన డిటెక్టివ్ నవల. అందమైన పైపిను గరల్ సరళాదేవి, ఆమెను కోరి పెళ్లి చేసుకున్న బిజినెస్‌మాన్ శేషాచారి—అతని తమ్ముడు, భాస్కరాచారి. మేనల్లుడు రవి, మేనకోడలు ఉమ ఈ నవలలోని ప్రధానపాత్రలు. సరళాదేవి దంతపుపెట్టె పోయింది. అందులో ఆమెకు

(5 వ పేజీ తరువాయి)

సంగతి తెలియకుండా దాగుతుందా? అప్పుడు తను వంచిందని బాహ్యంగా ప్రకటించుకోటమే అవుతుంది. తనను ప్రేమించిందేమో అనుకుంటే ఆతనికి నవ్వొచ్చింది. తనెవరు? ఆమె యెవరు? ఒకర్నిగురించి ఒకరికి తెలిసిన దెంత? ఎవరి పూదయపు పొడవు వెడల్పు లెంతెంత? ఆలోచనలు అర్థంలేకుండా సాగిపోతున్నాయి. ఆతనికి రాత్రి కంటిమీద కునుకు రాలేదు. తెల్లవారుజామున్న కొద్దిగా నిద్రొచ్చింది. జానకి మళ్లీ ఆతన్ని తన బాహు బంధంలోకి యిరికించుకుంది. కౌగిలి బిగిసింది. ఆతను బెదరి మేలుకున్నాడు. ఎదురుగా వున్న శవం నవ్వింది. అందరూ నిద్రపోతున్నారు ఆతనికి భయంకూడా వేసింది.

మర్నాడుదయం రెండెడ్ల బండి బయలు దేరింది. పాపం! గుండెలుబాదుకుంటూ-ఆకాశాన్ని చీల్చి వెండాడే ధ్వనితో ఏడవటాని కామె కెవరూ లేరు. అక్కడికి అయిదారు మైళ్ల దూరంలో ఓ చిన్న వూరుంది. ఆ దోవమ్మట కాల్లెడతాయి. అందులో శవాన్ని తీసుకెళ్లటానికి వాళ్ళు ఒప్పుకోరు. అంచేత డింగీ మాట్లాడి దాంట్లో తీసుకెళ్లాడు. ఆ వూరివాడు మరోడు ఆతనికి తోడు వచ్చాడు.

బాగ్‌లో వున్న ఆమె ఎడ్రస్ ప్రకారం వెతుక్కుంటూ వెళ్లి ఇల్లు కనుక్కున్నాడు. ఓటోలో వుంది. అక్కడ ఆరు తాటా కీళ్లున్నాయి.

జానకి మొదట చెప్పిన మాటల్ని నమ్మితే, నక్కడ పెద్ద బంగళా, బయట గూర్ఖా. ఆతను అవ్వుకున్నాడు. చుట్టూ మురికి ప్రదేశాలు. భరించలేని దుర్గంధం. ఇల్లు కనుక్కుంటూ వెళ్లాడు. ఆవిడ భర్తే అయ్యుంటాడు. ఇద్దరు పిల్లలకు అన్నం పెడుతూ కనిపించాడు.

"వెధవల్లారా! వున్న అన్నం యిదే! దీంతో ముగ్గురు పిండాలు తినాలి. మీ యమ్మ ఎక్కడ చచ్చిందో యేమో! ముండ! నే నంటే దానికి లెక్కవుంటేగా!" అన్నాడు.

"అమ్మ డబ్బు లేకపోతే నువ్వెలా తింటావు?" అనడిగింది ఎనిమిదేళ్ల అమ్మాయి.

"ఏడిశావ్" అంటూ వీపుమీద ఒక్కటి వేశాడు. మూర్తి ఆతన్ని పిలిచి సంగతంతా చెప్పాడు. ఇంటి ముందు జానకి శవం. "చచ్చిందా ముండ! పీడొదిలింది. అంతా కలిసి యీమాటు చస్తాం" అనన్నాడు మొగుడు. పిల్ల లిద్దరూ తల్లిమీద పడి ఏడవటం మొదలెట్టారు. లోపల సీమ వెండిగిన్నెల్లో వున్న పిడెకె డన్నం ఏడుస్తూ చూసింది.

ఆతను మాట్లాడకుండా వెనక్కు వచ్చేశాడు. ఆతనుకూడా మోకాలుమీద తల అన్ని ఏడుస్తున్నాడు. ఆతని జీవనాధారం పోయింది.

"ముండాకొడుకు! ...వున్నంతకాలం చంపుకు తిన్నాడు. ఇప్పు డెందుకీ కల్లి బొల్లి ఏడుపులు? నలుగురికీ తెలియదు వాడి గొడవ?... విడాకులిచ్చి మరోళ్లి చేసుకుంటానంది ఇల్లాలు."

"అయినా దాని కన్ని షోకులు కూడవు."

"మొగుడూ—ఇల్లూ అంటే లత్యం వుండాలి. పిల్లల్ని చూడు! ఆడుక్కుతినేవాళ్లలా! వెధవకి పాయ్యేకాలమా? పోయి కష్టపడి పనిచెయ్యకూడదూ? ఆడదాని సంపాదన మీద బతకటం?

అక్కడివాళ్లు నలుగురూ నాలుగూ అంటున్నారు. ఆతను వినలేక బయట కొచ్చాడు. ఆ మాట లింకా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. ఆతను నడకవేగం హెచ్చించాడు. దెబ్బ తగులుతే నెంటనే టించర్ అయొడిన్ పన్నయిచేసి నానా హంగామా చేస్తారు! ...తను ఉద్యోగం కేవలం లైఫ్ స్టడీ కోసమే చేస్తూంటల్! ...నిన్న పర్వంలో అనుభవం...

...అంతే! ఇంక ఆలోచించగూడదు. గతానికీ, వర్తమానానికీ మధ్య లోతైన అగాధాన్ని సృష్టించుకోవాలి. అదే జీవితంలో జయం పాదించటానికి కీలకం! గాంభీర్యం— హృదయపు లోతులు గురించి ఆలోచిస్తే, వున్న సుత కూడా పోతుంది. కొన్ని నిటలు పరిణామం.

హృదయంలో పెద్ద గాయం.
అతను కన్ను తుడుచుకున్నాడు.
రేతికి వెన్ను తగిలింది.
పెదిమలు వణకటానికి బరువుగా కదిలాయి.

ఎవరో వ్రాసిన ప్రేమలేఖలున్నాయి. ఆ లేఖలు 2000 యిస్తే యిస్తానని ఒక దొంగ "బ్లాక్ మెయిలీ" చెయ్యడానికి యత్నిస్తాడు ఇంట్లోనే శేషాచార్యుల్ని ఎవరో హత్యచేస్తారు సరళ అరెస్టవుతుంది.

ఆమె తరపున లాయర్ వకాలాడి వాదించి సరళ నిర్దోషి అని రుజువుచేస్తుంది. కథ బాగుంది. శైలికూడా బాగుంది. ముద్రణ గెటప్ బాగున్నాయి. ఫూల్ స్కేప్ సైజు. 195 పేజీలు. వెల రూపాయి పావలా. ప్రచురించినది: కుబేరా ఎంటర్ప్రైసెస్ లిమిటెడ్, 21, సుంకురామచెట్టి వీధి, మద్రాసు- 1.

జయశ్రీ

శ్రీ సామవేదం వేంకట కార్యపాణిగారు వ్రాసినది. ఆంధ్ర రాష్ట్రావతరణము. అమెరికా సైనిక సహాయం, ఫ్రెంచి ఇండియాకు స్వాతంత్రంవంటి రాజకీయ సమస్యలపై మధురమైన శైలిలో వ్రాయబడిన ఖండకావ్యసంపుటి. క్రౌన్ సైజు ఫెదర్ వైట్ కాగితంపై ముద్రణ. వెల రూపాయ. ప్రాప్తిస్థానం: శ్రీ కృష్ణ మణిమాల, పొన్నూరు, గుంటూరు జిల్లా.

నిత్యపూజా విధానం

దివ్యజ్ఞాన సమాజంలోని కొందరు హిందూ సభ్యులు 'భారతీయ సమాజ' మనుపేర ఒక సంఘాన్ని స్థాపించి. శ్రీ కృష్ణాజీ (జిల్లు కృష్ణమూర్తిగారు) ఆదేశానుగుణంగా సమకూర్చిన సమష్టి పూజా విధానాన్నే ఈ 'నిత్య పూజ' గ్రంథం సూచిస్తుంది.

క్రౌన్ సైజు 42 పుటలు: వెల అమూల్యం. ప్రాప్తిస్థానం ఎసంతా ఇన్‌స్టిట్యూట్, గుడివాడ.

ఉత్తమ జీవయాత్ర

సర్వతోముఖ ప్రజ్ఞాధురీణులు, శతాధిక గ్రంథకర్తలు అగు శ్రీ. శే. బ్రహ్మశ్రీ నాదెళ్ల పురుషోత్తమశాస్త్రిగారి జీవిత చరిత్రమిది శ్రీ పురుషోత్తమ కవీంద్రులు ప్రబంధాలు, రూపకాలు, శతకాలు, స్తోత్రాలు, అభివర్ణనాలు, కీర్తనలు, నిఘంటువులు, శాస్త్ర, వచన గ్రంథాలు అనేకం వ్రాసి పండిత, పామరజన ప్రశంస లందిన మహా నందితులు; మహర్షులు. వారి కృషిని గుణగణాలను, జీవిత విశేషాలను వారి కుమారులు శ్రీ మేధా దక్షిణామూర్తి శాస్త్రిగారు అతి మధురమైన శైలిలో రచించిన గొప్ప కావ్య మిది.

డెమ్మి 1/8 సైజు. వెల మూడు రూపాయలు. కాపలసిన వారు కృతికర్త శ్రీ నాదెళ్ల మేధా దక్షిణామూర్తి శాస్త్రిగారు, బందరు అని వ్రాయవచ్చు.

రెడ్డి రాజులు

శ్రీ ఆంధ్ర వెంకట నారాయణగారు రచించినది. పోలయ వేమారెడ్డి, అనపోతారెడ్డి, అనవేమారెడ్డి, కుమార గిరి, పెద కోమటి వేమారెడ్డి, మాచా రెడ్డిగార్ల జీవిత చరిత్రలు కల ఈ గ్రంథంలో ఆంధ్ర రెడ్డి నాయకుల వైభవ ప్రాభవాలు అభివర్ణించ బడ్డాయి.

విద్యార్థులకు ఉపయుక్తమైన గ్రంథ మిది. చక్కని శైలి. క్రౌన్ సైజు. 112 పేజీలు వెల ఒక రూపాయి. ప్రాప్తిస్థానం: శ్రీ పత్ర ప్రకాశకులు, పాలకొల్లు. పశ్చిమ గోదావరి జిల్లా.

వామన విజయం

డాక్టర్ ఆర్. జి. శర్మగారు వాసిన నాటకము, వామనావతార గాథను రమణీయంగా నాటక రూపమున, మృదుమధురమైన శైలిలో రచించడంలో శ్రీశర్మగారు కృతకృత్యులైనారు క్రౌన్ సైజు. 111 పేజీలు వెల 0-12-0. ప్రాప్తిస్థానం: రాయలు అండ్ కో, కడప.

చిన్నరెడ్డి హత్య

డిటెక్టివ్ నవల: రచన శ్రీ ముక్కామల నెల్లూరు ధాన్యం వ్యాపారస్థులు చిన్నరెడ్డిని విజయవాడలోని ఒక హోటల్‌లో హత్య చేశారు. ఆ హత్య రహస్యాన్ని ఆనందరావు అనే డిటెక్టివ్ భేదించిన కథ యిది. డెమ్మి 1/8 సైజు, 40 పేజీలు. వెల ఎనిమిదణాలు. ప్రాప్తిస్థానం: ఆంధ్రరత్న బుక్ డిపో, రైల్వే స్టేషన్ రోడ్డు, తెనాలి.

వజ్రపుటుంగరం

ఇదిన్నీ శ్రీ "ముక్కామల" రచించినదే ఈ నవలలోని కథలోకూడా డిటెక్టివ్ ఆనందరావే. అయితే కథారంగం తెనాలి. కథ మంచి బిగువుతో నడిచింది. డెమ్మి 1/8 సైజు. 40 పేజీలు. వెల ఎనిమిదణాలు: ప్రాప్తిస్థానం; ఆంధ్రరత్న బుక్ డిపో, రైల్వేస్టేషన్ రోడ్డు. తెనాలి.

అలిబాబా 40 దొంగలు

సుప్రసిద్ధ పర్షియన్ గాథ

"అలిబాబా 40 దొంగలు"ను బాలలకు ఆకర్షణీయంగా శ్రీ సి. యన్. శ్రేష్ఠి గారు ప్రచురించారు. సులభశైలిలో, ముచ్చటైన బొమ్మలతో 44 పేజీలలో ముద్రించబడిన ఈ చిన్న పుస్తకం వెల ఎనిమిదిఅణాలు. శ్రీ కె. సూర్యనారాయణశర్మగారు కథను రచించగా శ్రీ డి. దొరైస్వామిగారు చిత్రాలు సమకూర్చారు. ప్రతులకు ప్రకాశకులపేరిట, చారకమాస్, హైదరాబాద్-2 అన్న చిరునామా వ్రాయవచ్చు.

బాలల బొమ్మల పంచతంత్రము

దానాపు ఐదువేల సంవత్సరముల నుంచి బాలల దేశంలో ప్రచారంలో వున్న "పంచతంత్ర" కథలను బాలబాలికల ఉపయోగార్థం శ్రీ సి. యన్. శ్రేష్ఠిగారు పుస్తక రూపంలో ప్రచురించారు. "బాలల బొమ్మల పంచ

బరోడా మాజీ మహారాజ్, సీతాదేవి వివాహం రద్దు

విడాకు లిస్తూ జడ్జి తీర్పు

బొంబాయి, మార్చి 16—బరోడా మాజీ మహారాజా సర్ ప్రతాప్‌సింహ్ రావ్ గాయక్వార్ తన భార్య సీతాదేవిపై వేసిన విడాకుల దావాలో భార్యాభర్తలకు విడాకు లిస్తూ బొంబాయి సివిల్‌కోరు జడ్జి శ్రీ యల్. వి. పెండ్సే నేడు తీర్పునిచ్చారు. ప్రస్తుతం ఈమె లండన్, పారిస్‌లో నివసిస్తున్నది.

లండన్‌లో నివాసి అయిన రెండవ ముద్దాయితో మొదటి ముద్దాయికి సంబంధం వుండడం విడాకులకు కారణంగా పేర్కొనబడింది.

1943 డిసెంబర్ 31 వ తేదీన బరోడా మాజీ మహారాజుకు సీతాదేవికి బొంబాయిలో వేదోక్తంగా వివాహం జరిగింది. 1945 మార్చి 9 వ తేదీన వీరికి ఒక కుమారుడు కలిగాడు.

పిటీషనర్ తాను ఇండియా పౌరుడనని దరఖాస్తులో పేర్కొన్నారు.

1952 నుంచి 1955 మార్చి లోపల సీతాదేవి లండన్‌లోని గార్స్‌మేనర్ స్క్వేర్‌లో ఒక భాగం అద్దెకు తీసికొనివున్నదని, ఆ సమయంలో రెండవ ముద్దాయి తరుచు అక్కడికివచ్చి ఆమె వద్దనే వుంటూవుండేవాడని. వారిద్దరు కలిసివుండగా తాను చూసినానని పిటిషనర్ పేర్కొన్నాడు. ఆ ఇంటి హెడ్‌వార్డర్‌ను, సీతాదేవి కార్యదర్శిని కూడా సాక్షిలాగా పిటీషనర్ ఉదహరించాడు

మొదటి ముద్దాయి తరపున వాజ్మూలం దాఖలు చేయబడింది ఆమె తరపున వకీలు వాదించాడు. రెండవ ముద్దాయి మాత్రం ఎన్నడూ కోర్టుకు హాజరు కాలేదు.

వాది వాజ్మూలాన్ని, ఆయన సాక్షుల సాక్ష్యాన్నినమ్మి సీతాదేవికి రెండవ ముద్దాయి సంబంధం వుందన్న నిర్ధారణకువచ్చి వాది, ప్రతివాదుల వివాహాన్ని రద్దుచేస్తున్నట్టు జడ్జి తీర్పు చెప్పాడు.

ప్రస్తుతం పారిస్‌లో చదువుకుంటున్న కుర్రవానిని తన కవ్వగించాలని తాను వట్టు వట్టినని, కుర్రవాడు చదువుకోడానికి కాపలసిన డబ్బుకు తాను ఏర్పాటు చేస్తానని వాది పేర్కొన్నాడు.

ప్రతివాది వకీలు వారానికి ఒకసారి కుర్రవానినివాది చూడ్డానికి ప్రతివాదికి ఏ అభ్యంతరం లేదని చెప్పాడు.

ప్రతివాది ప్రస్తుతం మనోవర్తి కోరలేదు. కాని ముందు మనోవర్తిని తాను అడగదలుచుకున్నప్పుడు అలా కోరడానికి అధికారం వుండగలదని, ప్రస్తుతానికి ఆ హక్కును ప్రతివాది అట్టే పెట్టుకుంటున్నారని ఆమె తరపు వకీలు చెప్పారు. వాది ఖర్చులను కోరలేదు.

న్యూఢిల్లీ, మార్చి 16—బర్మా-ఇండియాల మధ్య అదాయాలపై రెండు స్థరుత్వాలు వస్తులు వసూలు చేయకుండా వూరడానికి గాను ఒడంబడిక చేసుకొనడానికి సమాలోచనలు జరుగుతున్నవని ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ నేడు లోక్ సభలో వివరించారు.

తంత్రము" పేరిట ప్రచురించిన మొదటిభాగం (మిత్రలాభము-మిత్రభేదము) "ఆంధ్రప్రభ" కార్యాలయానికి చేరినది. సులభ, సుందర శైలిలో శ్రీ కోలవెల్లి వేంకటరత్నంగారు ఈ కథలను రచించారు. శ్రీ డి. దొరైస్వామి గారి చిత్రాలు పుస్తకానికి మరొక ఆకర్షణ. రంగుల ముఖచిత్రంతో 118 పేజీలలో మనోహరంగా రూపొందించబడిన ఈ పుస్తకం వెల రు. 1-8-0. ప్రతులు "శ్రీ సి. యన్. శ్రేష్ఠి, చార్‌కమాన్, హైదరాబాద్-2" అన్న చిరునామా పెద్ద లభించగలవు.

నూతన స్త్రీలపాటలు

ఆంధ్రరత్న బుక్ డిపో (స్టేషన్ రోడ్డు-తెనాలి) వారు ప్రచురించిన ఈ పుస్తకంలో స్త్రీలు తరచు వివాహాది శుభకార్యాలలోను, ప్రతి పుణ్యకార్యాలలోను పాడుకునే మంగళహారతులు. గంగాగౌరి సంవాదం, పేలుకొలువులు, పెదకాకాని మల్లేశ్వరస్వామి శివలీలలు, శ్రీ గౌరీపార్వతీ కళ్యాణం, సీతనమర్తులసీదళం, పెదకాకాని సాంబశివ సృష్టి మహిమ, నాగేంద్రస్వామివారి స్తోత్రం, తులసి గోవిందనామములు, సీతాదేవి ఆనవాలు, నూతన పెండ్లిపాటలు, తలుపుదగ్గర పాటలు, ధర్మరాజు జూదం, అప్పగింతల పాటలు, శ్రీ పారిజాత పల్లవి, నలుగుపాటలు, శ్రావణమంగళ శుక్రవారముల పాటలు, శ్రీ సీతాకళ్యాణం, కాశీఖండమందుగు, పాండురంగ భజనకీర్తనలు, తిరుపతి గోవిందుని పాటలు, శ్రీ కృష్ణుని జననం, శ్రీ రామనామ మహాత్మ్యం, ఊర్మిళాదేవి నిద్ర, సీతనేవిళ్లు—వామనగుంతలాట—అనే 25 కీర్తికల కింద పందకుపైగా పాటలున్నాయి. అందరూ కొనదగిన సంపుటి. పుటలు, 108. వెల: 1-8-0.

మధురై విశేషాలు తెలుసుకోండి

యాత్రిక పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నిస్తున్న ఈ రోజులలో, ప్రతిజిల్లాలోని విశేషాలను, చారిత్రక ప్రసిద్ధిగాంచిన ప్రాంతాలను గురించి అందరికి తెలియ జెయ్యడానికి, తమిళనాడులో సస్సు, మోటారు రవాణా పరిశ్రమలో ప్రథమ స్థానం వహించిన శ్రీ టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ కంపెనీవారు కరపత్రాల ప్రచురణ ప్రారంభించారు. ఇందులో మొదటిగా మధురై జిల్లాను గురించి ప్రచురించిన గ్రంథమే ఇది. చాలా వ్యయ ప్రయాసలకు లోనై అత్యంత సుందరంగా దీనిని తయారు చేశారు. ఈ సద్ధతిని ఈ రకమైన అన్ని వాణిజ్య సంస్థలు అనుసరించి ఇలాంటి గ్రంథాలను ప్రచురించడం జాతీయ సంపదాభివృద్ధికి దోహద మివ్వగలదు.

—రాధాకృష్ణ



విజయవాడలో మార్చి 11 వ తేదీన జరిగిన 22 వ ఆంధ్రరాష్ట్ర విశ్వబ్రాహ్మణ మహాసభ సందర్భంలో ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. వీరాచారిగారికి సన్మానం జరుపబడింది

ఆంధ్ర సాహిత్యానికి శ్రీ చంద్రమౌళీశ్వర ప్రసాద్‌గారి అశేష సేవ

రచన
శ్రీ వేటూరి ఆనందమూర్తి

ముక్త్యాల పేరు వినగానే కళాదేవికి నేటికీ ఒళ్లు పులకరిస్తుంది. ఆమె హృదయం ఆనందంతో ఉప్పొంగిపోతుంది. ముక్త్యాల కళా సరస్వతికి ఒక చక్కటి చలువ పందిరి.

ఆంధ్ర సాహిత్య ప్రపంచంలో ఆధునిక యుగం గ్రీష్మమై విప్పులు చెదురుతుండగా, ఎన్ని వసంతాలో అనుభవించి చల్లగా, సస్యశ్యామలంగా వున్న దక్షిణ భారతం రసవిలుప్తమై, వీడ్కై, పాడుపడిపోయింది. ఆ యవస్థలో ఆ ఎడారిలో ఆదరణ లేక, ఆశ్రయం లేక కళా దేవత అష్టకష్టాలూ పడి, పడగాడ్పులకు తూలిపోతున్న పేద బాటసారిలా అలమటిస్తుండగా అల్లంత దూరంలో నిలువ నీడ కల్పించి, దప్పి తీర్చి, స్వాస్థ్యం చేకూర్చే చక్కని చలువ పందిరిలా ముక్త్యాలసంస్థానం కనులకు చల్లగా గోచరించింది. అటివే చలువ పందిళ్ళు అంతపాటివి, అంతకు పెదవి మరి నాలుగైదు దరిదాపుల కనపడినా పొరపడకుండా త్వరపడి అందులో ముందుగా అందరికీ అందుబాటులో ఉండే ఆ చిన్న చలువ పందిరిలోనే మొట్టమొదట ఆమె అడుగు పెట్టింది. అక్కడ అలసట తగ్గిన తర్వాతనే, దప్పి తీరిన పిదపనే మరి నాలుగైదు పందిళ్ళకూడా కలయదిరిగి ఒక్కొక్క చోట ఒక్కొక్క రసము గ్రోలి, ఒక్కొక్కటి అనుభూతిని పొంది, అందాన్ని పెంచుకొని, ఆనందాన్ని వంచుకొని అపరిమితమైన పరితృప్తిని ఆమె పొందింది. ఆ అనుభూతి ఎన్నటికీ మరవునకు రానిది. అందుకే ఆ పేరు వినగానే ఆమె మనసు చల్లబడుతుంది; ఆమె ఒళ్ళు పులకరిస్తుంది.

ముక్త్యాల సంస్థానం లో కళాదేవతకు కల్గిన సౌభాగ్యం అంతా యింతా కాదు. రసికులూ, సహృదయులూ, ఉదారులూ అయిన ఆ సంస్థానాధీశ్వరులు చేబట్టిన కార్యాలు, సాధించిన విజయాలు అన్నీయన్నీ కావు. వారు అన్ని కళలను పోషించారు. అందులోను ముఖ్యంగా లలితకళలను అధికంగా ఆదరించారు. ఏ అంశంలో కళ వారికి గోచరించినా వారు దానిని ఆరాధించారు. అట్లా వారిగాంచిన ఆ 'వానిరెడ్డి' వారి వంశంలో కీర్తిశ్రేష్ఠులు చంద్రమౌళీశ్వర ప్రసాద్ బహద్దర్‌గారు. వారి ఆదర్శ, ఆకీర్తి, ఆ హృదయము తలచుకొంటే తంజావూరి రఘునాథ నాయకుడు తలపునకు వస్తాడు. అంతటి క్రమస్వభావంగల కమ్మ ప్రభువులు వారు. విద్య లెఱిగి, సాహితీరసమహత్వ మెఱిగి, అందలి యందమెఱిగి, నిని మెచ్చి యిచ్చిన ప్రభువులు వారు; వారు తలపెట్టిన ఘన కార్యము లెన్నో ఉన్నా ముఖ్యంగా లలితకళలకు వారు చేసిన సేవను గూర్చి మాత్రమే స్థూలంగా ఇక్కడ కొంత స్మరిస్తాను.

భారతదేశంలో జాతిని పోషించి, నీతిని పెంపొందించినది బాబుగా మన ప్రాచీన సాహిత్యమే; ఆ సాహిత్యసంపద అంతా మనకు మన భారతంలోనూ, రామాయణంలోనూ గడ్డకట్టుకొని నిలిచివుంది. వాని నధ్యయనం చేసే మనదేశంలో మన మొక జాతిగాను, నీతిలోను జీవించగలుగుతున్నాము. అవి రెండూ మనకు రెండు కండ్ల వంటివి. ఆ రెంటినీ ఏకకాలంలో తెలిపించిన మహాప్రభువులు వీరు. ఆంధ్ర కవితా ప్రపంచంలో పరమగురువులయిన బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులవారిచేత మహాభారతమును యథామూలముగా అనువదింపజేసిన వారీ సంస్థానాధీశ్వరులే; ఆ తరువాత మహాకవులు, కవి సమ్రాట్టులు అయిన బ్రహ్మశ్రీ వేదమూర్తులైన విశ్వనాథ సత్యనారాయణగారిచేత శ్రీమద్రామాయణ కల్పవృక్షమును తమ పెరటిలో నాటించుకొన్నారు. తాతగారు భారతం వ్రాస్తే మనమడు రామాయణం వ్రాశారు. ఆ తాతను, మనుమని ఆదరించి వారిచేత ఆ మహాకావ్యములను చెప్పించిన ఖ్యాతి శ్రీ వారికే దక్కింది. వారీ కవీశ్వరులను ఘనముగా సత్కరించి తమ యశస్సును శాశ్వతంగా లోకంలో నిలుపుకొన్నారు.

ఇట్లా ఈ కవీశ్వరులను సత్కరించడంలోనే ఆ సంస్థానాధిపతులు తమను, తమ జాతిని తాము సమ్మానించుకొన్నంతగా వారి కృతిని పొందుతూ ఉండేవారు. ఆ సన్మానించడంలోనూ వారి కొక ప్రత్యేకత ఉన్నది. కవి సమ్రాట్టుల కడనుండి నేటి యువకవులదాకా అందరినీ ఏదోలాగున పీఠ సత్కరించి సన్మానించినవారే; ఏ ఉత్సవంలోనో, ఏ పండుగపూటలో ఏదో సందర్భం కల్పించుకొని ఎవరినో ఒకరిని సంభావించడం వారి కొక నరదా. ఒకతూరి సచ్చిదానందశ్రీస్వామి చాతుర్మాస్య కారణమున ముక్త్యాలకు వేంచేయగా చాలా గొప్పగా ఉత్సవం జరిగింది, ఎంతయో వ్యయము చేసిరి. ఆ సందర్భంలో అక్కడికి వచ్చిన ఆనేకులలో ముఖ్యులు పూజ్యులు శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులవారు. ఆ సమావేశ మునుగూర్చి శ్రీ శాస్త్రులవారు తమ "నానా రాజ సందర్శనం"లో పేర్కొన్నారు కూడా. "ఇతర నృపులగాంచిన దొకయెత్తు నిన్ను గాంచు టొకయెత్తు నుమ్మ ముక్త్యాలభూవ!" అని వారప్పుడచ్చంగా తామనుభవించిన దానిని మొగమిచ్చకములేకుండా చెప్పుకొన్నారు అట్లా ఆ యా కవులు, పండితులు ఎన్నిసారు ఆ సంస్థానమును సందర్శించారో! ఇట్లా అక్కడ జరిగిన అన్ని గోష్ఠుల లోకి నా యెరుకలో కొన్నేండ్ల క్రిందట జరిగిన సవ్యాంధ్ర సాహిత్య పరిషత్తు సభలు దివ్యముగా సాగినవి; ఆ పరిషత్తు తన జీవితంలో ఆ వైభవం అంతకు ముందెన్నడూ అనుభవించి యెరుగదు. ఆ పైన చూడనోచుకోలేదు కూడా; ఆహా! ఆ సభ కెంత చక్కని ఏర్పాట్లు చేశారు వారు! ఆ నాడు ఆంధ్ర సాహిత్యాకాశంలో తారల్లా మెరసిపోయిన మేధావులందరూ అక్కడ ఆగి వారి ఆతిథ్యం స్వీకరించినవారే; వారిని ఆశీర్వదించినవారే; ఆ సమావేశాలు తిరిగి మనం చూడబోము. వారిలో చాలామంది మన దురదృష్టం కొద్దీ వెళ్ళిపోయినారు కూడా! ఇట్లా కవి పండిత వర్గాన్ని కలకాలం పోషించడానికి కంకణం కట్టుకొన్నవారా ప్రభువులు!

అంతేనా? ప్రత్యేకంగా అక్కడొక ప్రెస్సు పెట్టి "సరస్వతి" అనే సాహిత్య మాసపత్రిక నొకదానిని వారు, వారి మిత్రులు కలసి నిర్వహిస్తుండేవారు. ఈనా దెన్ని పత్రికలనో చూస్తున్నాము గాని "ముక్త్యాల సరస్వతి" వంటి పత్రిక లేవీ! అద్భుతమైన, మౌలికమైన విషయ భారముగల విమర్శక వ్యాసాలతోను, ప్రాచీన శాసనపత్ర గ్రంథముల ప్రకటనకు తోడు ఆ పత్రిక సాహిత్య లోకానికొక దారి దివ్వెలా ఉండేది. ఉద్భటారాధ్య చరిత్ర, నానిచేతు పాఖ్యానము మొదలైన గ్రంథాలు లోకానికి మొదట ఆ పత్రికా ముఖంగానే వెల్లడయినవి. కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు ముఖ్యంగా అమూల్యములైన వ్యాసాలెన్నో అందులో ప్రకటించారు. వెలువడినది కొద్దిక